BHARATH SAMACHAR DIGITAL

23, ఫిబ్రవరి 2026, సోమవారం భారత్ సమాచార్

బీజేపీ నేతల అరెస్టు అప్రజాస్వామికం: వల్లభు వెంకటేశ్వర్లు



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుతో పాటు పలువురు నాయకులను పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం, నిర్బంధించడం అప్రజాస్వామికమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు కట్టుకొని సోమవారం మౌన నిరసన తెలిపారు. కామారెడ్డి ఘటనను సాకుగా చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి ఎదుగుదలను ఓర్వలేక అక్రమ అరెస్టులు కేసులు బనాయిస్తూ అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పోలీసులను ఉసికొలుపుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని బెదిరింపులకు పాల్పడితే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. బిజెపి తిరగబడితే పరిస్థితి వేరే తీరుగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అరిపోయే దీపం వంటిదని ఎన్నో రాష్ట్రాలలో ఓడిపోయి చతికిలబడిపోయినప్పటికీ రాష్ట్రంలో బలితెగించి వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం శాశ్వతం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా, మండల నాయకులు పాదిల నరసింహారెడ్డి, సందీప్, వెంకటేశ్వర్లు కుల్ల వెంకన్న, మునిగంటి యాకయ్య, భోగ అనిల్, వల్లముల రాజేందర్, గండి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar